Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 160
సంచిక : 278
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఆదివారం, జూన్ 21, 2026

## అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్

**జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి**

**టి మీడియా, జూన్ 20ఖమ్మం:** కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కలెక్టరేట్ లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి సి. హెచ్. రాంమూర్తి శనివారం తెలిపారు. జిల్లా కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో నిరంతరాయంగా పని చేస్తుందని అన్నారు. భారీ వర్షాలు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు, తదితర అత్యవసర పరిస్థితుల సమాచారాన్ని ప్రజలు వెంటనే కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1077 లేదా మొబైల్ నంబర్ 9063211298 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు. అలాగే వ్యవసాయానికి సంబంధించి జిల్లాలో నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల విక్రయాలు, ఇతరాలపై కూడా ప్రజలు కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్, ఫిర్యాదును నమోదు చేస్తారని రాంమూర్తి కోరారు.



## పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**-మెనూ పక్కాగా అమలు చేయాలి,**

**టిమీడియా, జూన్ 20కురవి:**శనివారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ , జిల్లాలోని బయ్యారం మండల పరిధిలో, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. స్వయంగా పాఠాలను బోధించి విద్యార్థులను ప్రశ్నలు అడగడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ అన్ని విద్యాసంస్థలు కలిపి (1032) ఉన్నాయని, అందులో చదువుతున్న 1 లక్ష 90 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, స్నాక్స్ అందించాలని, పిల్లలకు అర్థమయ్యే రీతిలో డిజిటల్ తరగతుల ద్వారా విద్య బోధనలు అందించాలని,

ప్రతి ఒక ఉపాధ్యాయుడు అందుకు అనుగుణంగా పకడ్బందీ ప్రణాళిక ద్వారా టైం టేబుల్ సిద్ధం చేసుకోవాలని, పిల్లలను వ్యక్తిగతంగా గమనిస్తూ ఉండాలని, విద్య అంశాలపై తల్లిదండ్రులతో చర్చించాలన్నారు,

బడిబాట కార్యక్రమంలో ఇప్పటివరకు 6వేల 709 మంది విద్యార్థినీ విద్యార్థులు నమోదు చేసుకోవడం జరిగిందని, మరింత విస్తృత ప్రచారం అవగాహన కల్పించి ప్రభుత్వ విద్యా సంస్థలలో అందిస్తున్న సౌకర్యాలను తెలియపరచాలని తద్వారా నమోదు శాతం పెంచేందుకు అన్ని విద్యాసంస్థల సిబ్బంది కృషి చేయాలని సూచించారు,

మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్న సిబ్బంది, కిందిస్థాయి ఉద్యోగుల కు కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని అట్టి నివేదికలను సమర్పించాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు,

ప్రతి ఒక్కరికి టెస్ట్ బుక్కులు ,నోట్ బుక్స్ అందించాలని, తెలుగు అన్ని సబ్జెక్టులతో పాటు ఇంగ్లీషులో ప్రావిణ్యం పొందడం కోసం ఉపాధ్యాయులు ఇంగ్లీషులోనే పిల్లలకు విద్యను అందించాలని, వారితో మాట్లాడాలని తెలిపారు,

జిల్లా వ్యాప్తంగా పిల్లలకు విద్యాబోధనలు హెల్త్ ,సానిటేషన్, న్యూట్రిషన్, మెడిటేషన్, క్రీడా, మేధస్సు లను వెలికి తీయాలని, విద్య అంశాలకు సంబంధించి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు.

ప్రతిరోజు విద్యాసంస్థలలో సానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, విద్యుత్, సరఫరా ఆటంకం లేకుండా చూడాలని, టాయిలెట్ స్, డైనింగ్ హాల్, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు బలవర్ధకమైన ఆహారం అందించాలని, కోడిగుడ్లు, బాలామృతం, తదితర పౌష్టిక ఆహారం కలిగిన నాణ్యమైన పదార్థాలను అందించాలని అన్నారు, అంగన్వాడి కేంద్రం పరిధిలో శ్యామ్, మ్యామ్ పిల్లలను గమనిస్తూ ఉండాలని వారికి సమయానికి మందులు అందిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, బయ్యారం తహసిల్దార్ నాగరాజు, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ప్రారంభం



**టి మీడియా, జూన్ 20,మధిర** కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మధిర జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి దీప్తి వేముల మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.

న్యాయస్థానాల్లో సంవత్సరాల పాటు కొనసాగే వివాదాలను సులభంగా, తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పరిష్కరించేందుకు లోక్ అదాలత్‌లు ఉత్తమ వేదికలని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా చెక్కు బౌన్స్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, బ్యాంకు రుణాలు, కుటుంబ వివాదాలు తదితర కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అనేక సివిల్ మరియు క్రిమినల్ కేసులను ప్రజల ముందు పరిష్కరించి అవార్డు కాపీలు అందజేశారు.

3లో

## భూసేకరణలో జాప్యం వద్దు

**జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మిక పరిశీలన.**



**టీ మీడియా, జూన్20, దమ్మపేట:**అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా భూ సమస్యలను వేగంగా పరిష్కరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సర్వేలు, భూసేకరణ ప్రక్రియల్లో జాప్యం సహించేది లేదని స్పష్టం చేస్తూ శనివారం దమ్మపేట మండలంలోని అక్కినేపల్లి, లింగంపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే, నాన్-క్యాడస్ట్రల్ సర్వే పనుల పురోగతిని కలెక్టర్ స్వయంగా పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. భూముల హద్దుల గుర్తింపు, రికార్డుల నమోదు ప్రక్రియలో ఖచ్చితత్వం పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సర్వే పూర్తి చేయాలని సూచించారు.అక్కినేపల్లి గ్రామంలో జరుగుతున్న నాన్-క్యాడస్ట్రల్ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్.. సర్వే వివరాలు, భూముల సరిహద్దుల గుర్తింపు విధానం, రికార్డుల నమోదు అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతతో కూడిన సర్వేనే భవిష్యత్ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారమవుతుందని పేర్కొన్నారు.లింగంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1458లో కొనసాగుతున్న ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్.. అటవీ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి సరిహద్దుల నిర్ధారణను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా అధికారులు అక్కినేపల్లి పరిధిలో సుమారు 4,400 ఎకరాల్లో ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే కొనసాగుతోందని, ప్రణాళిక ప్రకారం పనులు జరుగుతున్నాయని కలెక్టర్‌కు వివరించారు. మరో రెండు నెలల్లో సర్వే ప్రక్రియ పూర్తిచేస్తామని తెలిపారు.అనంతరం దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమై సీతారామ ప్రాజెక్టు అలైన్‌మెంట్, భూసేకరణ అంశాలపై సమీక్షించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూముల గుర్తింపు, సర్వే, సరిహద్దుల నిర్ధారణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించి ప్రాజెక్టు పనులకు ఎలాంటి అడ్డంకులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే పూర్తయితే అటవీ, రెవెన్యూ భూములపై స్పష్టత వస్తుందని, భవిష్యత్‌లో భూ వివాదాలు తగ్గుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేలు, భూసేకరణ ప్రక్రియలు పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ పర్యటనలో కొత్తగూడెం ఆర్డీవో మధు, దమ్మపేట తహసీల్దార్ రామ్ నరేష్, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ రావు, సర్వేయర్ నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు కట్టుదిట్టమైన ఏర్పాటు

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**టి మీడియా, జూన్ 20,ఖమ్మం:**చింతకాని మండలంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో రైతుమేళా నిర్వహించనున్నట్లు, అట్టి రైతు మేళా లో ఈ నెల 30 న ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నే సభ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మూడురోజుల పాటు నిర్వహించే రైతు మేళా, ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రైతు మేళా విజయవంతానికి పకడ్బందీ ప్రణాళిక, సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో కార్యచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, ఈనెల 28, 29, 30 తేదీల్లో మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో రైతు మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 150 స్టాల్స్ ఏర్పాటు చేసే ఈమేళాకు జిల్లా నుండి రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని వ్యవసాయాన్ని పండుగలా మార్చుకోవాలని, ఈ అవకాశాన్ని అన్న దాతలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. శాస్త్రవేత్తలు రైతు మేళాలో పాల్గొననున్నందున వారికి బస, రవాణా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతు మేళాకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్డీవో శ్రీరామ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. పురందర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, పిడి మెప్మా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఆక్వా రంగంలో అభివృద్ధి సాధించాలి

**బ్యాంకు మేనేజర్**

**ఈ మీడియా ,జూన్ 20, కూసుమంచి**:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు రైతులు ఆక్వా రంగంలో అభివృద్ధి సాధించాలని నాయకను గూడెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ కె రవికుమార్ సూచించారు. పాలేరు మత్స్య పరిశోధన కేంద్రములు మూడు రోజులపాటు జరిగిన శిక్షణ శిబిరం చివరి రోజు శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జలవనరులు పుష్కలంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఆధునిక పద్ధతిలో చేపల సాగు చేసి ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని రవికుమార్ పేర్కొన్నారు. మత్స్య పరిశోధన కేంద్రం సీనియర్ సైంటిస్టు అధిపతి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న ప్రతి విషయాన్ని సాహచర్లకు చెప్పి ప్రోత్సహించాలని, మత్స్యకారులు ఆచరణ పెట్టి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ లో ఆదిలాబాద్ నిర్మల్ పెద్దపల్లి మహబూబాద్ వరంగల్ నల్గొండ సూర్యాపేట భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాలకు చెందిన మొత్తం 25 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. శిక్షణానంతరం ప్రశంస పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బానోతు రవీందర్ శాంతన్న ప్రొఫెషనల్ కుమారి దివ్య చిక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం

**-సర్పంచులు,గ్రామ పంచాయతీ సిబ్బంది**



**టీ మీడియా, జూన్ 20, ములుగు బ్యూరో:** ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన గ్రామ సర్పంచుల శిక్షణ అనంతరం ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి, వాజేడు, వెంకటాపూర్ మండలానికి చెందిన గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, జీపివోలు,శానిటేషన్ సిబ్బంది స్వచ్ఛందంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు .గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు పడే విధంగా, గ్రామ సర్పంచులకు మంత్రి సీతక్క వారి చొరవతో 5 నెలల జీతాలు ఒకే సారి పడేలా ఆదేశాలు జారీ చేసినందుకు వారి స్వచ్ఛందంగా మంత్రి సీతక్క వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో డిపివో, కె వెంకయ్య. డి ఎల్ పి వో, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి, వాజేడు, వెంకటాపూర్ మండల సర్పంచులు,జీ పి వో లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన కందాల.

**టీ మీడియా ,జూన్ 20, కూసుమంచి:**నూతనంగా వివాహమైన నవ దంపతులను పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి శనివారం ఆశీర్వదించారు కూసుమంచి మండలంలోని కోక్యా తండాకి చెందిన తేజ వత్తు బాలాజీ లక్ష్మి ల కుమారుడు సాయి కుమార్,బిఅంజలి దంపతులను, నాయక్ అండ్ గూడెం గ్రామానికి చెందిన వెన్నెల సత్యం సునీత ల కుమారుడు రాకేష్ బిదివ్య లను, వెంకటాపురం గ్రామానికి చెందిన లక్ష్మయ్య వీరభద్రమ్మ కుమారుడు రాజేష్ బి ఇందు నవ దంపతులను కందాల అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు నవ దంపతుల దాంపత్య జీవనం సుఖ సంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ కందాల వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ నాయకులు మళ్లీ దు వెంకటేశ్వరరావు కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య ప్రధాన కార్యదర్శి ఎం డి ఆసిఫ్ నాయకులు జరుపుల బాలాజీ వడిత్య బాలకృష్ణ తదితరులు కందాల వెంట పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు.



## జాతీయ లోక్ అదాలత్ ప్రారంభం

లోక్ అదాలత్‌లో కుదిరిన రాజీ తీర్పులకు చట్టబద్ధత ఉండటంతో పాటు వాటిపై అప్పీల్‌కు అవకాశం ఉండదని, ఇరు పక్షాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆమె వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రామరాజు,ఏపీ పి జన్ను భద్రయ్య,పట్టణ సీఐ రమేష్,సబ్ ఇన్స్పెక్టర్స్ నవిత, విశ్వ తేజ,ఎం అబ్రహాం సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, డి జగన్మోహన్ రావు,బి పుల్లారావు, నంబూరి జనార్ధనరావు, పల్లపోతుల కృష్ణారావు,టి వెంకట్రావు,విజయ్ కుమార్, జే రమేష్,మాధురి తేజ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టండి



**ఎస్ఐ లతాశ్రీ .**

**టీ.మీడియా,.జూన్20, .చింతూరు:**
బాల్యవివాహాలను అరికట్టాలని చింతూరు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతా శ్రీ పిలుపునిచ్చారు. బాలిలకు 18 బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే బాలికలకు వివాహాలు జరపాలని సూచించారు. అలాగే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల పై అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు గూర్చి, మొబైల్లో మహిళలను ట్రాపింగ్ చేయడం గూర్చి అవగాహన కల్పించారు. మహిళలను ఎవరైనా వేధిస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం మరువరాదని పేర్కొన్నారు. .112, తదితర నెంబర్లు కు ఫోన్ చేసి తెలపాలని అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. మైనర్ బాలికలపై అత్యాచారాలు చేస్తే ఫోక్సో చట్టం ద్వారా శిక్షింపబడతారని పేర్కొన్నారు. ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్టులు చేశామంటూ తమకు పైకం చెల్లించాలని కోరుతూ వాట్సాప్ లో కాల్స్ వస్తుంటాయని వాటిని ఎవరు లెక్క చేయవద్దని, అలా చేస్తే ఎకౌంట్లో ఉన్న డబ్బులు అన్ని మాయమవుతాయని పేర్కొన్నారు. ఇలాంటి కాల్స్ వస్తే తమకు తెలియజేయాలని కోరారు. మైనర్ బాలురు, బాలికలు లైసెన్సులేకుండా వాహనాలు నడిపితే వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపైజకేసులు పెడతామని పేర్కొన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ వాడటం వల్ల 90 శాతం మరణాలు సంభవించకుండా ఉంటాయని కావున హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు విధిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. సిడిపిఓ. పి.జయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు చిన్న చిన్న సంఘటనలకు ఆవేశ పడిపోయి, మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఈ విధంగా చేసుకోవడం వల్ల పిల్లలు అనాధలవుతారని , తల్లిదండ్రులకు,చేసుకున్న భర్త వేదనకు గురవుతారని పేర్కొన్నారు. ఆత్మహత్య చేసుకోవటం మహాపాతకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సుధాకర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మహిళ చదువు కొని ఉండాలని, మహిళ విద్యాభివృద్ధి సాధించినప్పుడే, ఆ కుటుంబంలోని పిల్లలు విద్యాభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సి సి లు,మహిళా సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై గళమెత్తాను



**- మాజీ ఎంపీ నామ**

**టి మీడియా, జూన్ 20, ఖమ్మం:**రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 17వ లోక్‌సభలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా రైతుల సమస్యలను పార్లమెంట్ వేదికగా ఎన్నోసార్లు ప్రస్తావించి, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశానని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రైతాంగాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపేలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని ఆయన గుర్తు చేశారు. రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, విస్తృత స్థాయిలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ద్వారా వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా మార్చిన ఘనత నాటి కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలియజేశారు. వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థ కువెన్నెముక అని, రైతు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న పంట కొనుగోలు సమస్యలు, గిట్టుబాటు ధరలు, సాగునీటి ఇబ్బందులు, ఎరువులు, విత్తనాల కొరత, విద్యుత్ సమస్యలు వంటి అనేక అంశాలపై కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఒత్తిడి తీసుకొచ్చామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతుల ఖాతాల్లో నేరుగా పెట్టుబడి సాయం జమ చేసి, రైతు కుటుంబాలకు భరోసా కల్పించి, తెలంగాణను వ్యవసాయ రంగంలో దేశానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతుకు అండగా నిలవాలనే విధానాన్ని నాడు కేసీఆర్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రం నిర్దేశించిన కోటాకు పరిమితం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, అవసరమైతే రైతు సంఘాలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ మరో ఉద్యమానికి సిద్ధంగా ఉంటుందని, రైతు సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, అన్నదాతకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేసారు.

## పాలకుల విధానాల వలనే ధరల పెరుగుదల

**బి విజయ సారధి సిపిఐ జిల్లా కార్యదర్శి**

**టిమీడియా , జూన్20, కురవి** :కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు దాసోహమై సామాన్యులపై పెను భారాన్ని మోపుతున్నారని జిల్లా కార్యదర్శి విజయసారధి ఆగ్రహం వ్యక్తం చేశారు .సిపిఐ మరిపెడ మండల కౌన్సిల్ సమావేశం మండల కేంద్రంలో జరగగా ముఖ్యఅతిథిగా హాజరైన విజయసారధి మాట్లాడుతూ దళారీగా మారిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు వేలకోట్లు దోచిపెడుతూ,అన్ని రకాల వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడిపై మోయలేని భారం వేస్తూ మాటల గారిడితో పాలన సాగించడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలకు అలవాటుగా మారిందని విమర్శించారు.రేవంత్ ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన ఆసరా పెన్షన్ లను, అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇల్లు, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలిని డిమాండ్ చేశారు .గత ప్రభుత్వం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు వందలాది పడావు పడ్డాయాని వాటిని వెంటనే అర్హులైన పేదలకు పంచాలని కోరారు . ఈ సమావేశం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, మల్లేపాక యాకన్న, నారాయణ,పి వెంకన్న, వీరన్న, యం వెంకన్న, పి రమేష్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో నేత్రపర్వంగా యోగా దినోత్సవం



**-కనువిందు చేసిన విద్యార్థులు**

**టి మీడియా, జూన్ 20ఖమ్మం:**స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ ముందస్తు సంబరాలను శనివారం నేత్రపర్వంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం లను నిర్వహించి హుషారుగా గడిపారు. విద్యార్థులు పలు రకాల యోగాసన భంగిమలను వేసి, 12 రకాల సూర్య నమస్కారాలను ప్రదర్శించారు. యోగా గురువు సూచనల మేరకు ధ్యానం ను నిష్టగా నిర్వహించారు. వివిధ రకాల యోగాసన భంగిమలతో పాఠశాల మైదానం కనువిందు చేసింది.ఈ సందర్భంగా యోగాసనాలలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచానికి మన భారతదేశం ఇచ్చిన గొప్పకానుక యోగ అని తెలిపారు. యోగాసనాలు ప్రతి ఒక్కరిని నిత్యం ఉత్తేజకరంగా ఉంచుతుంది అని తెలిపారు. మానసిక, శారీరక దృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు యోగా ధ్యానం ఉపయోగపడతాయని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరికి తండ్రి గొప్ప హీరో అని పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఫాదర్స్ డే సందర్భంగా విద్యార్థులందరికీ ఫాదర్స్ డే గ్రీటింగ్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

